## 35 జంటలకు సామూహిక వివాహాలు



నూతన దంపతులతో చైర్మన్ గంటా రాధ

మణుగూరు టౌన్, డిసెంబర్ 6: స్థానిక స్నేహ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం 35 జంటలకు సామూహిక వివాహాలను దానధర్మ ట్రస్ట్ చైర్‌పర్సన్ గంటా రాధ చేయించారు. ఈ వధూవరులంతా భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, వరంగల్ జిల్లాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ నిరుపేదలు. వీరితోపాటు వీరి కుటుంబీకులు, బంధుమిత్రులు మొత్తం 3,000 మందికి విందు భోజనాలను ట్రస్ట్ ఏర్పాటు చేసింది.

## రామయ్యకు నిత్య కల్యాణం

భద్రాచలం, డిసెంబర్ 6: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం ప్రాకార మండపంలో బుధవారం స్వామి వారికి అర్చకులు నిత్య కల్యాణం నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

## మౌలిక వసతుల టెండర్లకు ఆహ్వానం

భద్రాచలం, డిసెంబర్ 6: భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని 86 ఆశ్రమ, 17 గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ఆసక్తి, అనుభవం ఉన్న సంస్థల నుంచి టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు పీవో ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. జీఎస్టీ నంబర్, బ్యాంక్ ఖాతా కలిగిన రాష్ట్రంలోని ఏ ప్రాంతానికి చెందిన కాంట్రాక్టర్లయినా పాల్గొనవచ్చని పేర్కొన్నారు. పాఠశాలల్లో ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు, కిటికీ జాలీలు, మరుగుదొడ్ల తలుపులు, ట్యాప్స్ అమర్చడం/మరమ్మతు చేయడం వంటి పనులు చేయాల్సి ఉంటుందని వివరించారు. ఆసక్తిగల వారు భద్రాచలం ఐటీడీఏలోని ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ కార్యాలయం నుంచి డిసెంబర్ 8 నుంచి 12వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు రూ.2,000 చెల్లించి టెండర్ షెడ్యూల్ పొందవచ్చని తెలిపారు. 2.50 శాతం ధరావత్తు సొమ్మును 'ఈఈ ట్రైబల్ వెల్ఫేర్, ఐటీడీఏ, భద్రాచలం' పేరుతో డీడీ తీయాలని; ఇది ఎస్‌బీఐ భద్రాచలం బ్రాంచ్‌లో చెల్లుబాటయ్యేలా ఉండాలని వివరించారు. పూర్తి చేసిన టెండర్ షెడ్యూల్‌ను ఈ నెల 13వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ శాఖ, భద్రాచలం కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు. టెండర్లను 14న ఉదయం 11.00 గంటలకు టెండర్‌దారుల సమక్షంలో పీవో తెరుస్తారని తెలిపారు.

## సామగ్రి సరఫరాకు...

భద్రాచలం, డిసెంబర్ 6: భద్రాచలం పంచాయతీకి పారిశుధ్యం, విద్యుత్, నీటి సరఫరా మెటీరియల్, స్టేషనరీ సరఫరా చేసేందుకు, ముక్కోటి ఉత్సవాలకు అద్దె ప్రాతిపదికన ట్రాక్టర్లు, డోజర్, జేసీబీ, ప్రొక్లెయిన్ సమకూర్చేందుకు టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి సీహెచ్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే సంవత్సరం మార్చి 31 వరకు కాంట్రాక్ట్ ఉంటుందని పేర్కొన్నారు. ఈ నెల 18న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు టెండర్లు వేయవచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు పంచాయతీ కార్యాలయంలో సంప్రదించవచ్చని సూచించారు.

## హోంగార్డుల దినోత్సవం

గుండాల, డిసెంబర్ 6: స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం హోంగార్డుల దినోత్సవాన్ని సీఐ రవీందర్ నిర్వహించారు. హోంగార్డ్ గడ్డం నగేష్‌ను సన్మానించారు. సీఐ కిన్నెర రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దూడలను తరలిస్తున్న ఆటో పట్టివేత

సారపాక, డిసెంబర్ 6: భద్రాచలం బ్రిడ్జి మీదుగా సారపాక వైపు ఆవు దూడలతో వెళ్తున్న ట్రాలీ ఆటోను భద్రాచలానికి చెందిన న్యాయవాదులు తిరుమలరావు, చల్లా శివకృష్ణ బుధవారం ఆపారు. బూర్గంపహాడ్ ఎస్సై రాజ్‌కుమార్‌కు సమాచారమిచ్చారు. వాహనాన్ని ఆయన స్టేషన్‌కు తరలించారు.

## అంబేద్కర్‌కు నివాళులు

సారపాక, డిసెంబర్ 6: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పాత సారపాకలోని ఆయన విగ్రహానికి కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ నాయకులు బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అశ్వాపురం, డిసెంబర్ 6: స్థానిక అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాల్వ సంసోన్, మేకల భాస్కర్, డేవిడ్, జయరాజు, సతీష్ పాల్గొన్నారు.

భద్రాచలం, డిసెంబర్ 6: స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కుంజా ధర్మా పూలమాల వేశారు.

## పనులను త్వరగా పూర్తి చేయాలి

భద్రాచలం, డిసెంబర్ 6: ఐటీడీఏ పరిధిలోని అసంపూర్తి పనులను త్వరగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను పీవో ప్రతీక్ జైన్ ఆదేశించారు. వారితో ఆయన బుధవారం తన చాంబర్‌లో సమీక్షించారు. ఆశ్రమ, గురుకుల పాఠశాలల్లోని పదోతరగతి విద్యార్థులు విద్యార్థులు సంపూర్ణ ఉత్తీర్ణత సాధించేలా చూడాలన్నారు. అధికారులు డేవిడ్ రాజ్, మణెమ్మ, తానాజీ, ఉదయ్‌భాస్కర్, డాక్టర్ శిరీష, డాక్టర్ రవిబాబు, ఉద్యానవన శాఖాధికారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ముసురు కమ్మింది.. ఉసురు తీసింది



దుమ్ముగూడెం: మునిగిన వరి పొలాలు



చుంచుపల్లి: పెనుబల్లి లోలెవల్ వంతెనపై మొర్రేడు వాగు ప్రవాహ ఉధృతి



బూర్గంపాడు: కొల్లు చెరువు సమీపంలో నీట మునిగిన మినుము చేను



పాల్వంచ రూరల్: దంతెలబోరలో మునిగిన వరి



మణుగూరు టౌన్: నీట మునిగిన వరి పంట



చర్ల: నీట మునిగిన పంట పొలాలు



రామవరం: ఓసీ క్వారీల్లో నిలిచిన వర్షపు నీరు



పర్ణశాల: సున్నంబట్టి ప్రధాన రహదారిపై వర్షపు నీరు



పాల్వంచ రూరల్: నీట మునిగిన రాజాపురం చప్టా

**నమస్తే నెట్‌వర్క్:** రైతుకు తన పంటే ప్రాణం. ఆ పంట పోతే.. తన ప్రాణం పోయినంతగా విలవిల్లాడుతాడు. ఇప్పుడు అదే జరిగింది. తుఫాన్ ప్రభావంతో ఈదురుగాలులతో కూడిన వర్షం తరుముకొచ్చింది. చేతికొచ్చిన పంటను, కళ్లాల్లోని ధాన్యాన్ని ముంచెత్తింది. పంటల ఉసురు (ప్రాణం) తీసింది. ఎందరో రైతుల కష్టార్జితాన్ని, వారి జీవనాధారాన్ని కబలించింది. కోలుకోలేనంతగా దెబ్బతీసింది. కన్నీళ్లు మిగిల్చింది.

పాల్వంచ మండలంలో దాదాపు 17,00 ఎకరాల్లోని వరి, మిర్చి పంటలు దెబ్బతిన్నాయని వ్యవసాయ శాఖాధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. చుంచుపల్లి మండలంలోని పెనుబల్లి మొర్రేడు వాగు లోలెవల్ వంతెనపై వరద ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని 730 ఎకరాల్లో వరి దెబ్బతిన్నదని వ్యవసాయ శాఖాధికారులు నిర్ధారించారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో 575 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని ఏవో రాకేశ్ తెలిపారు. అశ్వాపురం మండలం గొల్లగూడెంలో 50 గొర్రెలు చనిపోయాయి. సింగరేణి మణుగూరు ఏరియాలోని ఓసీ-2, ఓసీ-4 గనుల్లో వరద నిలవడంతో బుధవారం ఒక్కరోజే 18వేల టన్నుల ఉత్పత్తికి ఆటంకమేర్పడింది. కొత్తగూడెం ఏరియా జేవీఆర్వోసీ, కిష్టారం ఓసీలోకి వరద చేరడంతో సుమారు 40వేల టన్నుల ఉత్పత్తికి ఆటంకమేర్పడింది



లక్ష్మీదేవిపల్లి: మునిగిన వరిని పరిశీలిస్తున్న అధికారులు



పాల్వంచ రూరల్: నీట మునిగిన వరి పనలు



పినపాక: ధాన్యం రాశిపై పరదా



కరకగూడెం: వరి ధాన్యం రాశులపై పరదాలు



జూలూరుపాడు: నేలవాలిన పంటను చూపుతున్న రైతు



పాల్వంచ: శ్రీనివాస కాలనీ వద్ద మొర్రేడు ప్రవాహం



ఆళ్లపల్లి: రాయిపాడు వద్ద పూర్తిగా తడిచిన వరి కుప్పలు



దుమ్ముగూడెం: అలుగు పారుతున్న గంగోలు చెరువు